సాక్షి
వికారాబాద్
బుధవారం । 23 । అక్టోబర్ । 2024



సమాజ హితం

పర్యావరణానికి ముప్పుగా మారిన ప్లాస్టిక్ రక్కసిని తరిమేయడానికి ఆమె కంకణబద్ధురాలైంది.

8లో ▸



నాణ్యత ఉంటేనే బిల్లులిస్తాం

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటిస్తేనే బిల్లులు చెల్లిస్తామని అడిషనల్ కలెక్టర్ సుధీర్ స్పష్టం చేశారు.

8లో ▸



దుద్యాల అభివృద్ధికి పెద్దపీట

దుద్యాల్ మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.8.50కోట్లు మంజూరయ్యాయి.

9లో ▸

న్యూస్‌రీల్

రేపు జాబ్‌మేళా

అనంతగిరి: జీఫోర్‌ఎస్ సెక్యూరిటీ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాల కోసం గురువారం వికారాబాద్‌లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సుభాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్ పక్కనే గల ఐటీఐ కళాశాలలో ఉదయం 10.30గంటల ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు. యువకులు మాత్రమే అర్హులన్నారు. కనీసం పదో తరగతి పాసై ఉండాలన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

పరిగి: పట్టణంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభయ్యాయి. మూడు రోజుల పాటు వేడుకలను నిర్వహించనున్నారు. ఉదయం స్వామివారికి అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ఠ, అంకుమార్చన వంటి పూజలు చేశారు. ఉత్సవాల్లో ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఎదిరే కృష్ణ, నరేందర్ పాల్గొన్నారు.

మోదీతోనే సమర్థ పాలన సాధ్యం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీ నాయకులు

ధారూరు: ప్రధాని మోదీతోనే సమర్థ పాలన సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్లనందు అన్నారు. మంగళవారం మండలంలోని నాగారం, అల్లాపూర్, నాగసమందర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. బీజేపీ నాయకులతో కలిసి ఆన్‌లైన్ సభ్యత్వాల నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోదీ నాయకత్వాన్ని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ధారూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వైస్ చైర్మన్ రాజునాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు ఎం రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి మణికంఠ, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్‌గౌడ్, నాయకులు పాండుగౌడ్, వివేకానందరెడ్డి, శివమణి, కె.అంజయ్య, యాదగిరి, రమేశ్, వీరేశం, రాజన్న అంజి, నవీన్, శివ, నరేష్ పాల్గొన్నారు.

నూతన నియామకం

అబ్దుల్లాపూర్‌మెట్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడి (వర్కింగ్ ప్రెసిడెంట్)గా కోహెడా గ్రామానికి చెందిన కందాళ బలదేవరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బలదేవరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న ఉద్యమకారులను ఏకం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఫోరం తరపున పనిచేస్తానన్నారు.

చైర్మన్‌గిరీ.. ఎవరికో మరి!



పరిగి మార్కెట్ కమిటీ కార్యాలయం

పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం నేతల ప్రయత్నాలు

- ఎమ్మెల్యే వద్ద మూడు రోజులుగా పంచాయితీ
- పార్టీ కోసం పనిచేసిన వారికే ఇవ్వాలని పలువురి డిమాండ్

పరిగి: పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి ఇవ్వాలి అనే దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. ఆశావహులు ఎక్కువగా ఉండటంతో ఉత్కంఠ నెలకొంది. జిల్లాలోని అన్ని మార్కెట్ కమిటీల చైర్మన్ల ప్రమాణ స్వీకారాలు పూర్తవుతున్నా పరిగి, కుల్కచర్ల మార్కెట్ కమిటీలపై స్పష్టత రాలేదు. పరిగి చైర్మన్ పదవి కోసం ఆశావహులు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి వద్దకు క్యూ కడుతున్నారు. తమకే పదవి ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఎమ్మెల్యే మాత్రం ఈ విషయంపై ఆచితూచి అడుగులు వేస్తున్నారు. గతంలో ఎస్సీకి రిజర్వేషన్ కావడంతో ఈ సారి జనరల్‌కు వస్తుందని నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో పైరవీలను ముమ్మరం చేశారు. నియోజకవర్గంలో రెండు మార్కెట్ యార్డులు ఉండగా పరిగి పెద్దది. చుట్టు పక్కల మండలాలు దోమ, పూడూరు నాయకులు కూడా చైర్మన్ పదవి కోసం ఆశలు పెట్టుకున్నారు. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు.

జనరల్‌కు వస్తుందనే ఆశతో..

పరిగి మార్కెట్ చైర్మన్ పదవి ఈసారి జనరల్‌కు వస్తుందని నాయకులు ఆశ పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఎవరికి వారు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తమకే చైర్మన్ పదవి వస్తుందని తెలిసిన వారి వద్ద చెప్పుకుంటున్నారు. కొంత మంది పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇందులో పరిగి, దోమ మండలాలకు చెందిన వారు ఉన్నారు. పరిగి పట్టణానికి చెందిన అశ్రఫ్, బాదం శ్రీను, రఘుమోహన్‌రెడ్డి, పాలది శ్రీను, కృష్ణారెడ్డి, దోమకు చెందిన విజయ్‌కుమార్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. కృష్ణారెడ్డి మాత్రం తనకు ప్రత్యక్ష రాజకీయాలపై ఆసక్తి లేదని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఎంతో మంది పార్టీలు మారారని, 25 సంవత్సరాలుగా కాంగ్రెస్‌నే నమ్ముకొని పనిచేస్తున్నామని తమకే చైర్మన్ పదవి ఇవ్వాలని అశ్రఫ్ ఎమ్మెల్యేను కోరినట్లు తెలిసింది. పై పేర్కొన్న పేర్లలో ఒకరి పేరును పరిశీలించాలని ఎమ్మెల్యేకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించినట్లు సమాచారం. పరిగి నుంచి పోటీ ఎక్కువగా ఉండటంతో ఎవ్వరికి చైర్మన్ పదవి ఇచ్చినా ఇబ్బంది తప్పదనే భావనతో దోమ మండలానికి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఒక వేళ పరిగికి ఇవ్వాల్సి వస్తే అశ్రఫ్, రఘుమోహన్‌రెడ్డిల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

రాజకీయంగా ఎదగాలని..

రాజకీయంగా ఎదగాలన్నా.. పేరు ప్రతిష్ఠలు రావాలన్న మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఉండాలని నాయకులు భావిస్తున్నారు. పదవి ఉంటే నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా పేరు వస్తుందని పలువురు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేసేందుకు తాము సిద్ధంగా లేమని నామినేటెడ్ పోస్టులు ఇస్తే తీసుకుంటామని ఆశావహులు అంటున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ నాయకుడు ఎమ్మెల్యేతో టచ్‌లో ఉంటూ గట్టిగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. తనకు పదవి ఇస్తే ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేసే వారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ముందే మాట ఇస్తున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే పరిగికి వచ్చిన ప్రతిసారి మార్కెట్ కమిటీపై చర్చ జరుగుతోంది. తమకే పదవి ఇవ్వాలని నాయకులు పట్టుపడుతున్నారు. అయితే పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు వస్తాయని ఎమ్మెల్యే అంటున్నట్లు సమాచారం.

భగ్గుమన్న పాత కక్షలు

- కర్రలు, ఇనుప రాడ్లతో విచక్షణా రహితంగా దాడి
- ఏడుగురికి తీవ్ర గాయాలు
- దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు

కుల్కచర్ల: పాత కక్షలను మనసులో పెట్టుకుని ఓ వ్యక్తి ఇంటికి వెళ్లి, కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేసిన ఘటన కుల్కచర్ల మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్‌రెడ్డి, బాధితుల వివరాల ప్రకారం.. అంతారానికి చెందిన యువకుడు చరణ్ (ఇంటర్ సెకండియర్) సోమవారం సాయంత్రం తాగునీరు పట్టుకునేందుకు గ్రామంలోని ఓ బోరు వద్దకు వెళ్లాడు. బోరు సమీపంలో ఇల్లు ఉన్న బసయ్య (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) అనే వ్యక్తి చరణ్‌ను దుర్భాషలాడాడు. అతను వెళ్లి ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పాడు. దీంతో చరణ్ కుటుంబ సభ్యులు బసయ్యకు వద్దకు వెళ్లి మాతో మళ్లీమళ్లీ ఎందుకు గొడవలు పెట్టుకుంటున్నారని నిలదీసి వెళ్లిపోయారు. దీన్ని అవమానంగా భావించిన బసయ్య సోమవారం రాత్రి తన కుటుంబ సభ్యులను పిలిపించుకుని కర్రలు, ఇనుపరాడ్లతో చరణ్ ఇంటిపైకి వెళ్లారు. యువకుడి తండ్రి చంద్రమౌళి(ఫీల్డ్ అసిస్టెంట్)తోపాటు కుటుంబ సభ్యులైన నారాయణమ్మ, వెంకట్రాములు, శ్రీకాంత్, లావణ్య, అక్షయ, చరణ్‌పై విచక్షణారహితంగా దాడి చేశారు. వీరందరికీ తీవ్ర గాయాలు కావడంతో నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు.. బసయ్య, రాములు, చెన్నయ్య, అనిల్, కావలి శ్రీను, బొల్ల నర్సింలు, కావలి తిరుపతయ్యపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పదహారేళ్లుగా కలహాలు

ఇరు కుటుంబాల మధ్య భూ సంబంధిత సమస్యలపై పదహారేళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. 2008 అక్టోబర్ నెలలో ఇందుకు సంబంధించి పలు కేసులు సైతం నమోదయ్యాయి. 2021లోనూ గొడవలు కావడంతో పరస్పరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. తాజాగా చోటుచేసుకున్న ఘర్షణతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



పోలీస్ స్టేషన్ వద్ద క్షతగాత్రులు



కందనెల్లి గ్రామంలో బీజేపీ సభ్యత్వం చేయిస్తున్న రమేష్‌కుమార్

దేశ సంక్షేమమే బీజేపీ లక్ష్యం

పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్‌కుమార్

పెద్దేముల్: దేశ సంక్షేమమే బీజేపీ లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని మంబాపూర్, నాగులపల్లి గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కందనెల్లి గ్రామంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డితో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందన్నారు. మోదీ పాలనను చూసి దేశ ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జిల్లా సభ్యత్వ సహ ప్రముఖ్ భద్రేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సందీప్‌కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భూమి నర్సింహ, నాయకులు శంకర్ జీ, శివ, రాఘవేందర్‌రెడ్డి, హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ మురళి



అధికారులతో మాట్లాడుతున్న ఆకునూరి మురళి

కొడంగల్: జిల్లాలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. మంగళవారం కొడంగల్‌లోని కడా కార్యాలయంలో జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి కార్పొరేట్ స్థాయిలో బోధన ఉండేలా చూడాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యా వ్యవస్థలో పూర్వ, ప్రాథమిక, ఉన్నత విద్యపై ఉన్నతాధికారులతో చర్చించారు. ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పాఠశాలలో ఇంగ్లిష్ బోధనను ఆచరణలో పెట్టాలన్నారు. సమావేశంలో రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు పీఎల్ విశ్వేశ్వరరావ్, సీహెచ్ వెంకటేశ్, కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, డీఈఓ రేణుకాదేవి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, వికారాబాద్, నారాయణపేట జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వసతులు పెంచాలి

కొడంగల్ రూరల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలను మంగళవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జెడ్పీహెచ్ఎస్ తోపాటు జీపీఎస్, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలకు అవసరమయ్యే వసతుల కోసం నివేదిక పంపినట్లు అధికారులు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలోని సరుకులను ట్రైనీ కలెక్టర్ పరిశీలించారు. వసతులు, సౌకర్యాల గురించి చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎన్కెపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణకు కాళ్లు లేకపోవడంతో బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ ఇప్పించాలని కలెక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పిఎల్.విశ్వేశ్వర్‌రావు, సీహెచ్.వెంకటేష్, ఎంఈఓ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిత్తాపూర్‌లో పత్తిచేనును పరిశీలిస్తున్న నర్సింహారావు తదితరులు

సాగులో మెలకువలు తప్పనిసరి

మంచాల: పంటల సాగులో రైతులు మెలకువలు తప్పనిసరి నేర్చుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు అన్నారు. మండల పరిధిలోని చిత్తాపూర్‌లో మంగళవారం కృషి విజ్ఞాన్ కేంద్ర, జిల్లా డ్రైలాండ్ అగ్రికల్చర్ సౌజన్యంలో నిర్వహించిన క్షేత్ర దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధిక సాంద్రత సాగుతో పంట దిగుబడి 20 నుంచి 30 శాతం పెరుగుతుందన్నారు. రైతులు పంట సాగు విషయంలో నూతన పద్ధతులను అవలంబించాలన్నారు. భూసార పరీక్షలు మొదలుకొని విత్తన శుద్ధి.. పంట దిగుబడి వచ్చే వరకు ఆధునిక పద్ధతిలో పంటలు సాగు చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతులతో సమావేశమయ్యారు. కంది, పత్తి పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఏ సుజాత, క్రీడా సీనియర్ సైంటిస్ట్ చంద్రకాంత్, ప్రిన్సిపాల్ ఏఆర్ రెడ్డి, శాస్త్రవేత్తలు భాస్కరన్, షేక్, మీరా, విజయ్‌కుమార్, శ్రీకృష్ణ, మండల వ్యవసాయాధికారి మాధవీలత, ఏఈఓలు లింగ స్వామి, సాయిసిరి, సాయి వాణి, రైతు సంఘం చైర్మన్ సుధాకర్, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు సన్నద్ధం కండి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

- కలెక్టర్ ప్రతీక్ జైన్
- కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని ఆదేశం



పాల్గొన్న అధికారులు

అనంతగిరి: ధాన్యం సేకరణకు సిద్ధం కావాలని, అలాగే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలుపై సన్నాహక, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం క్వింటాలు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,320లు, సాధారణ రకానికి రూ.2,300, సన్న రకం వడ్లకు అదనంగా రూ. చెల్లిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్నరకం ధాన్యం గుర్తించడానికి ఏఈవో, ఏఓల సహకారం తీసుకోవాలని సూచించారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం సేకరణకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సన్నరకం ధాన్యం నింపిన బస్తాలకు ఎర్ర దారంతో కుట్టి ఎస్ అనే అక్షరం ముద్రించాలని ఆదేశించారు. దొడ్డు రకం ధాన్యం బస్తాలకు ఆకుపచ్చ దారంతో కుట్టాలని సూచించారు. రెండింటిని వేర్వేరు లారీల్లో నింపి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో 130 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, అందులో 18 సన్నరకం ధన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటాయన్నారు. ధాన్యం తెచ్చే రైతులకు కేంద్రాల వద్ద తాగునీటి వసతి, ఎండ నుంచి రక్షణ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అవసరం మేరకు గోనె సంచులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీసీఎస్ఓ మోహన్‌బాబు, డీఎంసీఎస్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి సారంగపాణి, డీసీఓ నాగ లింగాచారి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐకేపీ సభ్యులు పాల్గొన్నారు.

దోపిడీకి.. స్టాంప్!

- నిబంధనలకు విరుద్ధంగా రెవెన్యూ స్టాంపుల విక్రయం
- వంద రూపాయల బాండ్ పేపర్‌కు రెండింతలు వసూలు చేస్తున్న వెండర్లు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



తాండూరులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

తాండూరు: ఆర్థిక పరమైన లావాదేవీలు జరగాలన్నా.. ఇళ్లు, భూముల క్రయ విక్రయాలకు రెవెన్యూ స్టాంపులు ఎంతో ముఖ్యం. నిత్యం ఏదో ఒక పని కోసం ప్రజలు స్టాంప్ పేపర్లు కొనుగోలు చేస్తుంటారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకున్న కొందరు స్టాంప్ వెండర్లు నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. తాండూరు పట్టణంలో 8 మందికి రెవెన్యూ స్టాంప్‌లు విక్రయించే లైసెన్సు ఉంది. వంద రూపాయల బాండ్ పేపర్‌కు 5 శాతం అదనంగా వసూలు చేసుకోవచ్చు. కానీ కొంతమంది స్టాంప్ వెండర్లు నిబంధనలకు విరుద్ధంగా రూ.10ల బాండ్ పేపర్‌ను రూ.30కి.. రూ.20 స్టాంప్ పేపర్‌ను రూ.40కి, రూ.50 పేపర్‌ను రూ.80కి విక్రయిస్తున్నారు. వంద రూపాయల రెవెన్యూ స్టాంప్‌ను ఏకంగా రూ.180కి విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. రెండు రోజుల క్రితం పట్టణంలోని ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన ఈర్షద్ విద్యుత్ మీటర్ల కోసం రూ.100 విలువ చేసే మూడు రెవెన్యూ స్టాంప్‌లను కొనుగోలు చేశాడు. అయితే సదరు స్టాంప్ వెండర్ ఒక్కో పేపర్‌కు రూ.180 చొప్పున తీసుకున్నాడు. ఇదేమిటని ఈర్షద్ ప్రశ్నించాడు. స్టాంప్ పేపర్లు తేవాలంటే భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుందని సదరు వెండర్ సమాధానం చెప్పాడు. దీంతో చేసేది లేక మూడు స్టాంప్‌లు కొనుగోలు చేసినట్లు ఈర్షద్ తెలిపారు. ఈ విషయాన్ని సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేశాడు. అయితే ఈ విషయం తమ పరిధిలోకి రాదని నగరంలోని ఐజీకి ఫిర్యాదు చేయాలని అధికారి సమాధానం ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని వివరించాడు. అనంతరం ఫిర్యాదు స్వీకరించారని, హైదరాబాద్‌లోని ఐజీ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేయాలని చెప్పినట్లు పేర్కొన్నాడు. ఈ విషయమై సబ్ రిజిస్ట్రార్‌ను వివరణ కోరగా స్టాంపుల క్రయ విక్రయాలన్నీ ఆన్‌లైన్ ద్వారానే జరుగుతాయని, అధిక ధరలకు విక్రయించే విషయంతో తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు.



సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేస్తున్న ఈర్షద్

చర్యలు తీసుకోవాలి

తాండూరు పట్టణంలో స్టాంప్ వెండర్లు దోపిడీకి పాల్పడుతున్నారు. రెండు రోజుల క్రితం విద్యుత్ మీటర్ల కోసం రెవెన్యూ స్టాంపులు కొనుగోలు చేసేందుకు బస్ స్టేషన్ వద్ద ఉన్న స్టాంప్ వెండర్ వద్దకు వెళ్లా. రూ.100 విలువ చేసే మూడు స్టాంప్ పేపర్లు తీసుకున్నా. ఒక్కో పేపర్‌కు 5శాతం అదనంగా తీసుకోవాల్సి ఉండగా ఏకంగా రూ.180 చొప్పున వసూలు చేశాడు. ఇదేమిటని అని అడిగితే మా దగ్గర ధర ఇలాగే ఉంటుందని.. ఇష్టం ఉంటే తీసుకోవాలి లేకుంటే వెళ్లిపోవచ్చని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు. ఈ విషయమై సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. జిల్లా అధికారులు స్పందించి స్టాంప్ వెండర్లపై చర్యలు తీసుకోవాలి.

– ఈర్షద్, తాండూరు

క్లుప్తంగా

పిడుగుపాటుకు మేకల మృతి


మేకల కళేబరాలు

కుల్కచర్ల: పిడుగుపాటుకు రెండు మేకలు మృతి చెందిన ఘటన సాల్వీడ్ గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జోగు అంజిలయ్య జీవనోపాధి కోసం మేకలను సాకుతున్నారు. ఎప్పటిలాగే మేకలను ఇంటి నుంచి పొలానికి మేత కోసం తీసుకెళ్లారు. సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షానికి ఒక్కసారిగా పిడుగు పడడంతో రెండు మేకలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. దీంతో సదరు రైతు కన్నీటి పర్యాంతమయ్యారు. మేకల విలువ సుమారు రూ.20 వేలు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకున్నారు.

సమీకృత భవనాల నిర్మాణానికి సన్నాహాలు

తహసీల్దార్ వెంకటేశ్ ప్రసాద్



దుద్యాల్: మండల కేంద్రంలో నిర్మించాల్సిన మండల సమీకృత భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తహసీల్దార్ వెంకటేశ్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. సమీకృత భవనాల ఏర్పాటుకు మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర ఉన్న 1105 సర్వే నంబర్‌లోని భూమిని ఎంపిక చేసేందుకు స్థల పరిశీలన చేశామన్నారు. సమీకృత భవనాలను అక్కడే ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు అభిప్రాయ పడ్డారన్నారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 25వ తేదీన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తెలపాలని సూచించారు.

పింఛన్ల పెంపునకు పోరు

వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

మంచాల: పింఛన్ల పెంపు కోసం ప్రభుత్వంతో పోరాటం చేయాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన వికలాంగుల హక్కుల పోరాట సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసరా పింఛన్లు పెంచుతామని చెప్పి పది నెలలు గడుస్తున్నా నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. పింఛన్‌దారులను ఎన్నికల ముందు నమ్మించి మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దీనిపై గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోరాటానికి సంసిద్ధం కావాలన్నారు. ఇబ్రహీంపట్నంలో ఐదు వేల మంది పింఛన్‌దారులతో మహాసభ ఏర్పాటు చేస్తామన్నారు. నవంబర్ 26న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. దివ్యాంగుల సమస్యలపై ఉద్యమాలు పెద్ద ఎత్తున చేస్తామన్నారు. మంచాల మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి కమిటీ అధ్యక్షుడిగా ఆశ్వల బాలరాజును ఎన్నుకున్నారు. ఆయనతో పాటు మరో పది మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కరంటోత్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, మండల అధ్యక్షుడు దానయ్య, నాయకులు సంజీవ, భాను, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత


ప్రహరీని కూల్చివేస్తున్న సిబ్బంది

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలోని పసుమాముల గ్రామ రెవెన్యూ పరిధిలోని అక్రమ నిర్మాణాన్ని కమిషనర్ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది కూల్చివేసింది. గ్రామంలో సర్వేనంబర్ 386/3లో స్వాతంత్య్ర సమరయోధుడికి చెందిన 9.39 ఎకరాల భూమికి ఆక్రమించుకోవడంతో పాటు ప్రహరీ నిర్మాణం చేపట్టారన్న బాధితుడి ఫిర్యాదుతో మున్సిపల్ అధికారులు మంగళవారం జేసీబీతో కూల్చి వేయించారు. నిబంధనలను అతిక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

ఉపాధికి ఊతం సమాజ హితం

జ్యూట్ బ్యాగుల తయారీతో స్వయం స్వావలంబన

పర్యావరణానికి ముప్పుగా మారిన ప్లాస్టిక్ రక్కసిని తరిమేయడానికి ఆమె కంకణబద్ధురాలైంది. నిత్యం ఉపయోగించే ప్లాస్టిక్ కవర్లకు బదులు అందరూ జ్యూట్ బ్యాగులను వినియోగించాలని భావించింది. అందుకు తగ్గట్లుగా తర్ఫీదు తీసుకొని 'జ్యూటి ఫై' పేరుతో జనపనార సంచులను తయారు చేస్తూ సమాజ హితానికి పాటుపడుతూనే ఆర్థికంగా నిలదొక్కుకుంది తాండూరులోని వాల్మీకినగర్‌కు చెందిన జి.ఉమాదేవి. ఆమె విజయగాథపై ప్రత్యేక కథనం.

- తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న ఉమాదేవి
- 'షీ ఇన్‌స్పైర్ ఉమెన్స్' అవార్డు అందుకున్న తాండూరువాసి

తాండూరు టౌన్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆర్థిక చేయూత, ఉపాధికల్పన కోసం పట్టణంలోని శివాజీచౌక్‌లో 'జ్యూటి ఫై' కంపెనీ పేరుతో జ్యూట్ బ్యాగుల తయారీ కేంద్రాన్ని 2022లో ఉమాదేవి ఏర్పాటు చేశారు. తొలుత రూ.లక్ష పెట్టుబడితో ఒక్క మిషన్ ఏర్పాటు చేసి కుటీర పరిశ్రమగా జ్యూట్ బ్యాగుల తయారీని ప్రారంభించారు. వీటి తయారీ కోసం ప్రత్యేకంగా ఆరు నెలల పాటు గుంటూరులో శిక్షణ తీసుకున్నారు. జ్యూట్ బ్యాగుల తయారీకి కావాల్సిన ముడిసరుకును కోల్‌కతా, బిహార్ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు.

అభిరుచికి తగ్గట్లు

పర్యావరణ ప్రేమికులు ఎక్కువగా జ్యూట్ బ్యాగుల వినియోగానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. పుట్టినరోజు, వివాహాది తదితర శుభ కార్యాలకు రిటర్న్ గిఫ్టులుగా వీటిని అందజేస్తున్నారు. ఈ క్రమంలో ముందుగానే బ్యాగుల కోసం ఆర్డర్లు ఇస్తున్నారు. బ్యాగులపై వధూవరుల పేర్లు, కార్పొరేట్ కంపెనీ, దుకాణాల పేర్లను ప్రింట్ వేస్తున్నారు. ఆర్డర్లు పెరగడంతో పెట్టుబడిని రూ.ఐదు లక్షలకు పెంచి మరికొన్ని మిషన్లను ఏర్పాటు చేశారు. దీంతో అక్కడ పనిచేయాల్సిన వారి సంఖ్య కూడా పెరగడంతో ప్రస్తుతం 12 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. 30 శాతం లాభాలు వస్తున్నాయని ఆమె పేర్కొంటున్నారు.


జ్యూట్ బ్యాగు తయారీలో సూచనలిస్తున్న ఉమాదేవి

గ్లోబల్ ఉమెన్ ఇన్‌స్పిరేషన్

జ్యూట్ బ్యాగులను పలు రకాల రంగులు, సైజులు, డిజైన్లలో తయారు చేయడంతో ఎక్కువ మంది వాటి వినియోగంపై మక్కువ చూపుతున్నారు. ఢిల్లీకి చెందిన గ్లోబల్ ఉమెన్ ఇన్‌స్పిరేషన్ సంస్థ మహిళా సాధికారత, ఉపాధి కల్పనకు కృషి చేస్తున్న వారికి 'షీ ఇన్‌స్పైర్ ఉమెన్స్' అనే కాన్సెప్ట్‌తో దేశంలో మహిళా వ్యాపారులకు అవార్డులను అందజేస్తున్నారు. ఈ ఏడాది పట్టణానికి చెందిన ఉమాదేవి జ్యూట్ బ్యాగులను తయారు చేస్తూ, పలువురికి ఉపాధి కల్పించడంతో ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఇటీవల ఆమె ఢిల్లీలో సంస్థ నుంచి అవార్డు అందుకున్నారు.



ఢిల్లీలో అవార్డు అందుకుంటున్న ఉమాదేవి (ఫైల్)



పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రభుత్వం ప్రజలకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు, జ్యూట్ బ్యాగుల వల్ల కలిగే లాభాలను వివరించాలి. జ్యూట్ బ్యాగుల తయారీ పరిశ్రమలకు సబ్సిడీపై రుణం అందించాలి. ఎన్ని బ్యాగులు కావాలన్నా ఆర్డర్‌పై తయారు చేసి ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. దీనివల్ల ఎక్కువ మందికి ఉపాధి దొరికే అవకాశం ఉంది.

– ఉమాదేవి, జ్యూటిఫై కంపెనీ, తాండూరు

ప్రజల చూపు బీజేపీ వైపు

గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు జానకిరామ్ చౌహాన్

కుల్కచర్ల: రాష్ట్రంలో రానున్నది బీజేపీ సర్కారేనని ఆ పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జానకిరామ్ చౌహాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ నేతలతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ లెవల్ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనను ప్రజలు మెచ్చుకుంటున్నారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను బీజేపీ అమలు చేసి అందిస్తున్నారని తెలిపారు. ప్రజలంతా బీజేపీ వైపే ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ సర్కార్ రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదు చేస్తున్న బీజేపీ నేతలు

నేరాల కట్టడిలో 'సీసీ'లు కీలకం


గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

తాండూరు రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి

పెద్దేముల్: గ్రామంలో ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తాండూరు రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నాగులపల్లిలో సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామస్తులు ముందుకు వచ్చి సుమారు 24 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో దొంగతనాలు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో పెద్దేముల్ ఎస్‌ఐ గిరి, ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు బస్వరాజ్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, హన్మంతురెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

మొదటిసారి సందర్శన

తాండూరు రూరల్ సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారి సీఐ శ్రీనివాస్‌రెడ్డి పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఎంత మంది స్టాఫ్ ఉన్నారు. మండలంలో ముఖ్య సమస్యలు ఏమున్నాయని ఎస్‌ఐ గిరిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

రక్షణ కల్పించండి

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

తాండూరు రూరల్: కుటుంబ సభ్యులను ఎదురించి పెళ్లి చేసుకున్న ఓ ప్రేమ జంట రక్షణ కల్పించాలని కరన్‌కోట్ పోలీసులు ఆశ్రయించింది. ఎస్ విఠల్‌రెడ్డి వివరాల మేరకు.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు, పరిగి ప్రాంతానికి చెందిన యువతి హైదరాబాద్‌లో ఉండి రెండేళ్ల నుంచి ప్రేమించుకుంటున్నారు. ఇరువురూ మేజర్లు కావడంతో గత శనివారం ఓ దేవాలయంలో పెళ్లి చేసుకున్నారు. ఈ క్రమంలో తమకు ఇరు కుటుంబాల నుంచి ప్రాణ హాని ఉందన్నారు. వారి నుంచి రక్షణ కల్పించాలని మంగళవారం కరన్‌కోట్ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు లిఖితపూర్వకంగా ఫిర్యాదును జంట నుంచి తీసుకున్నారు. అనంతరం ఇరు కుటుంబసభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.

యువకుడి అదృశ్యం


వంశీకృష్ణ (ఫైల్)

పెద్దేముల్: ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన మంగళవారం పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ గ్రామానికి చెందిన వంశీకృష్ణ(27) సోమవారం మధ్యాహ్నం భోజనం చేసి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మరుసటి రోజు సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. దీంతో వంశీకృష్ణ తండ్రి చంద్రశేఖర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

సర్పంచ్ పోటీకి కొట్లాట

బషీరాబాద్: పంచాయతీ ఎన్నికలు రాక ముందే సర్పంచ్ పదవీకి పోటీ విషయమై దాయాదులు కొట్టుకున్న ఘటన బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొర్విచెడ్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ గఫార్ తెలిపిన విరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాల శ్రీనివాస్ మండల యువజన కాంగ్రెస్ నాయకుడు. సోమవారం రాత్రి తాను వచ్చే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తానని ఆయన దాయాది శ్రీనివాస్‌తో అన్నాడు. దీనికి నువ్వు పోటీ చేస్తే నేను చేస్తా.. నిన్ను ఓడించి గెలుస్తా.. అంటూ ఇద్దరి మధ్య మాటమాట పెరిగింది. అంతటితో ఆగకుండా ఒకరినొకరు కొటుకున్నారు. గమనించిన శ్రీనివాస్ కుటుంబసభ్యులు అక్కడి చేరుకొని దాడి చేసుకున్నారు. ఇదే విషయమై రెండు వర్గాల వారి ఫిర్యాదు మేరకు ఐదుగురిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

అనంతగిరి: వికారాబాద్ టౌన్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దాడిలో ఏడుగురు పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం వికారాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పట్టణంలోని కొంపల్లి సమీపంలోని ఓ ఫాంహౌస్‌లో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.19 వేల నగదు, ఆరు మొబైల్ ఫోన్‌లు, కారు, 2 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు.

మార్కెట్ అభివృద్ధికి కృషి

మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ మహేందర్‌రెడ్డి

మర్పల్లి: మార్కెట్‌కు ఆదాయ వనరులు సమకూర్చి అభివృద్ధికి బాటలు వేస్తామని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన నూతన పాలకవర్గం పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తమపై నమ్మకం ఉంచి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారన్నారు. మార్కెట్‌లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా సభ్యులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం బస్తాలకు ప్రభుత్వ మద్దతు ధరలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. మార్కెట్ కార్యదర్శికి పాలకవర్గం సభ్యులు, సిబ్బంది సహకరించాలన్నారు. అంతకు ముందు చైర్మన్ చాంబర్‌లో చైర్మన్ మహేందర్‌రెడ్డిని, వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్‌ను, డైరెక్టర్లను స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములుయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేశ్, బ్లాక్–2 అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామేశ్వర్, మాజీ సర్పంచ్‌లు అబ్రహాం, పాండురంగారెడ్డి, మధుకర్‌రెడ్డి, సలీం, మాజీ ఎంపీటీసీలు మహేశ్, సురేశ్‌లతో పాటు మర్పల్లి, బంట్వారం, మోమిన్‌పేట్ మండలాల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, సూపర్ వైజర్ లక్ష్మణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశ్‌యాదవ్, మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.


తాండూరు రూరల్: రోడ్డును పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ సుధీర్ తదితరులు

నాణ్యత ఉంటేనే బిల్లులిస్తాం

అడిషనల్ కలెక్టర్ సుధీర్

తాండూరు రూరల్: సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటిస్తేనే బిల్లులు చెల్లిస్తామని అడిషనల్ కలెక్టర్ సుధీర్ స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిధిలోని చింతమణిపట్నంలో ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన తనిఖీ చేశారు. గ్రామంలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్ల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన రోడ్లకు సంబంధించి కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేశామన్నారు. నాణ్యతగా నిర్మిస్తేనే బిల్లులు చెల్లిస్తామని అన్నారు. ఆయన వెంట పంచాయతీరాజ్ డీఈ నాగభూషణం, ఎంపీడీఓ విశ్వప్రసాద్, ఎంపీఓ ఆనంద్‌రావు, పంచాయతీ కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, గ్రామస్తులు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బషీరాబాద్: గత ప్రభుత్వంతో ప్రత్యేక అభివృద్ధి నిధుల(ఎస్‌డీఎఫ్)తో చేసిన పనులను జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మంగళవారం పరిశీలించారు. మండలంలోని ఎక్మాయి, దామర్‌చెడ్, కొత్లాపూర్, పర్వత్‌పల్లి గ్రామాల్లో గతంలో నిర్మించిన సీసీ రోడ్ల పనులు, బోర్లు తవ్వించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చేసిన పనులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీఓ విజయ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ షేర్‌ఖాన్, పీఆర్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరియాదవ్

అనంతగిరి: రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరియాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్‌ను కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు. డే స్కాలర్‌షిప్‌లను ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కోర్సులకు రూ.20 వేలకు పెంచాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి రీయింబర్స్‌మెంట్ మంజూరు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్‌లను ప్రైవేట్ యూనివర్సిటీల్లో అమలు చేయాలన్నారు. ఈ సంవత్సరంలో అదనంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 బీసీ గురుకుల పాఠశాలలను మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటికి వెంటనే పక్కా భవనాలు నిర్మించాలన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. గురుకులంలో అదనపు సెక్షన్‌లు కేటాయించి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకుల సీట్లు కేటాయించాలన్నారు. జూనియర్ అడ్వకేట్లకు ఇచ్చే స్టైఫండ్ నెలకు రూ.10వేల నుంచి 20వేలకు పెంచాలన్నారు. బీసీ స్టడీ సర్కిల్‌కు రూ.200 కోట్లు కేటాయించాలన్నారు. కోచింగ్ పద్ధతులు మార్చాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకొనే బీసీలకు రూ.2.50 లక్షల ప్రోత్సాహకం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు నర్సింలు, బీసీ సంఘం జిల్లా నాయకులు మల్లేశం, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.


అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పీడీఎస్‌యూ ఉత్సవాలకు సన్నద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న గీత

విజయవంతం చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గీత పిలుపు

అనంతగిరి: ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఈనెల 24న నిర్వహించే పీడీఎస్‌యూ 50వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి గీత పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం వికారాబాద్‌లో పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. పీడీఎస్‌యూ ఇచ్చిన స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం నిత్యం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నారన్నారు. సమాజహితం కోసం సాగే పోరాటంలో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. కామ్రేడ్ జార్జిరెడ్డి, ప్రసాద్‌ల అడుగుజాడల్లో నడుస్తూ విద్యా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తుందనారు. అర్ధ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, శ్రీకాంత్, మహేందర్, నవీన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి


వికారాబాద్‌లోని జెడ్పీ బాలుర పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

తపస్ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి

అనంతగిరి: పెండింగ్ కరువు భత్యం(డీఏ)ను విడుదలతో పాటు కొత్త వేతన సవరణ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు ఉపాధ్యాయ ధర్మగ్రహ దీక్షకి సిద్ధమయ్యామన్నారు. మొదటగా పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన, అనంతరం ఈ నెల 28న మండల తహసీల్దార్‌లకి వినతిపత్రం సమర్పించుట, నవంబర్ 5న కలెక్టరేట్‌ల వద్ద ధర్నా చేస్తామన్నారు. అంతలోపు ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే నవంబర్ 23న చలో ఇందిరా పార్క్‌లో ధర్మగ్రహ దీక్ష చేపడుతామన్నారు. ఎన్నో ఆశలతో ఏర్పాటు అయినా కొత్త ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లు డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యులు వెంకటేశం, మండల కార్యదర్శి సంతోష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ధారూరు: బాల్య వివాహాల నియంత్రణకు సాధన స్వచ్ఛంద సంస్థ ద్వారా తీసుకుంటున్న చర్యలు సంస్థ నిర్వాహకుడు చిక్కు రాహుల్ మంగళవారం నేతలకు వివరించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, అటవీశాఖ మంత్రి కొండా సురేఖలను కలిసి సంస్థ కార్యకలాపాలను తెలిపారు. హైదరాబాద్‌లోని వారి నివాసాలకు వెళ్లి కలిసిన ఆయన తమ సంస్థ ప్రజల్లోకి వెళ్లి బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తుందని చెప్పారు. ఆడ పిల్లల మేలు కోసం సాధన సంస్థ చేస్తున్న కృషిని స్పీకర్, మంత్రి అభినందించారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు.


స్పీకర్ ప్రసాద్‌కుమార్‌తో రాహుల్